ప్రజాశక్తి
శుక్రవారం 21 మార్చి 2025 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఎంపీపీ పదవుల భర్తీకి నోటిఫికేషన్

విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా మండల ప్రజాపరిషత్‌లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశారు. మార్కాపురం త్రిపురాంతకం మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నికకు, పుల్లలచెరువు మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్ష పదవికి, యర్రగొండ పాలెం మండల ప్రజా పరిషత్ సభ్యుడు (కో-ఆప్టెడ్) ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల ఎన్నికకు సంబంధించి గజిటెడ్ అధికారి(కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి) మండల ప్రజాపరిషత్ సభ్యులకు ఈ నెల 23న నోటీసు జారీ చేస్తారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల కోసం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. మండల ప్రజా పరిషత్ సభ్యుడు(కో-ఆప్టెడ్) ఎన్నిక కోసం గజిటెడ్ అధికారి మండల ప్రజాపరిషత్ సభ్యులకు ఈ నెల 23న నోటీసు జారీ చేస్తారు. ప్రత్యేక సమావేశం ఈ నెల 27న నిర్వహిస్తారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ఈనెల 27న ఉదయం 10 గంటల లోపు చేపడతారు. అదే రోజు ఉదయం 10 నుంచి 12 గంటల లోపు నామినేషన్ స్క్రూటీని నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 లోపు అర్హత కలిగిన నామినేషన్లను ప్రచురిస్తారు. మధ్యాహ్నం 1 గంట లోపు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుంది. మధ్యాహ్నం ఒంటి గంటకు కోఆప్టెడ్ ఎన్నిక, ప్రమాణ కార్యక్రమం నిర్వహిస్తారు. ఏదైనా కారణంతో (కోరం లేకపోవటం) మండల పరిషత్ అధ్యక్షుని ఎన్నిక జరగకపోతే ఈ నెల 28న ఉదయం 11 గంటలకు ఎన్నికను నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి

రూ.10 వేల కోట్లు కేటాయించాలి

కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

5లో

'పశ్చిమ ప్రకాశం'పై

తీవ్ర నిర్లక్ష్యం



రాస్తారోకోను విరమింపజేసేందుకు సిపిఎం నేతలను లాగేస్తున్న పోలీసులు

- 'వెలిగొండ'పై బడ్జెట్‌లో ప్రాధాన్యత ఎక్కడ.?
- 'మార్కాపురం' జిల్లా మాటేమిటి...?
- హామీల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించిన 'సిపిఎం'
- సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా
- కోర్టు కూడలిలో రాస్తారోకో
- పోలీసులు, నేతలకు మధ్య తోపులాట, ఉద్రిక్తత

ప్రజాశక్తి-మార్కాపురం

పశ్చిమ ప్రకాశంపై కూటమి సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తోంది. ఇచ్చిన హామీలు సైతం గాలికి వదిలేసింది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వ లేదు. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం సగానికి పైగా పూర్తిచేసుకున్న తరువాత అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఎప్పుడన్నది తేల్చలేదు. ఈ నేపథ్యంలో సిపిఎం 3లో



సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు, ప్రజలు



మృతిచెందిన చిన్నారులు

చెరువులో జారిపడి

అన్నదమ్ములు మృతి

7లో

ఎఆర్ ఎస్ఐ

రవికుమార్ సస్పెన్షన్

5లో

వడగాడ్పుల పట్ల జాగ్రత్త

- ముందస్తు చర్యలపై అవగాహన కల్పించాలి..
- కలెక్టర్ వెంకటమురళి



కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పుల పట్ల జాగ్రత్తలు వహించాలని, వడగాల్పులపై ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. వడగాడ్పుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికలపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, షామియానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం మూడు గంటల లోగా ఎవరూ ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడ దెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడ్డతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వేసవి లో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాపట్ల రైల్వేస్టేషన్ నుంచి

'గూడ్స్' రవాణాతో మరింత మేలు

కలెక్టర్ వెంకట మురళి



గూడ్స్ ద్వారా రవాణాను ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

బాపట్ల రైల్వేస్టేషన్ నుంచి గూడ్స్ వ్యాగన్ ద్వారా ఎగుమతులు, దిగుమతులు రవాణాకు అనుమతులు రావడం ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని కలెక్టర్ జె.వెంకటమురళి అన్నారు. గురువారం స్థానిక బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ ద్వారా లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని కలెక్టర్ జె.వెంకట మురళి, స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడంతో జిల్లా రూపురేఖలు మారతాయన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసంస్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివద్ధి చెందాయన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయని చెప్పారు. చీరాల నుండి సరుకుల రవాణా కోసం రైల్వే రేక్ వచ్చేదని, ఇక నుండి బాపట్ల లోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు అవుతాయని పేర్కొన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని చెప్పారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు దీని ద్వారా ఎంతో మేలు కలుగుతుందన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎకువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేకల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసర వస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్ల ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. బాపట్ల జిల్లా 3లో

పిచ్చికుక్క స్వైర విహారం

ప్రజాశక్తి-మార్కాపురం : మార్కాపురం పట్టణంలోని అరవింద ఘోష్ వీధిలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. గత రాత్రి ఆ వీధిలో పది మందిపై దాడి చేసింది. ఈ కుక్క దాడిలో పలువురు గాయపడ్డారు. క్షతగాత్రులకు స్థానిక సర్వజన ఆసుపత్రిలో చికిత్స నిర్వహిస్తున్నారు. కుక్కల నియంత్రణపై అధికారులు దృష్టి సారించాలనిస్థానికులు కోరుతున్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 133/2024

Between :

వల్లెపు చిన అంజయ్య ..వాది

Vs

వల్లెపు వీరాంజనేయులు ... ప్రతివాది

To

1.వల్లెపు వీరాంజనేయులు తండ్రి పెద అంజయ్య, బొడ్డువానిపాలెం (గ్రామం), మరియు పోస్ట్, కొరిశపాడు (మండలం), బాపట్ల (జిల్లా)

(ప్రతి వాది)

పైనెంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 30-04-2025వ తేది ఉదయం 10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి:

తేది: 15-3-2055 ఇట్లు

పంచాగ్నుల రమేష్
వాది తరపు అడ్వకేట్, అద్దంకి,
బాపట్ల జిల్లా.
సెల్ నెం 99487 88290

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో

E.P. No: 6/2014

IN

O.S.No: 371/2011

Between :

పునాది వెంకటరామిరెడ్డి ..... డి.హెచ్.ఆర్

Vs

కేలం సురేంద్రరెడ్డి .... జె.డి.ఆర్

నోటీసు

To

కేలం సురేంద్ర రెడ్డి తండ్రి చెన్నారెడ్డి, చినకొత్తపల్లి గ్రామం, మరియు పోస్ట్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు ఈపీలో శ్రీ కోర్టు వారు మీకు ఆర్డర్ 21 రూల్ 66 సి.పి.సి ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపిన మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ అగునట్లు ఉత్తర్వులు శ్రీ కోర్టు వారు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల 3-4-2025 వ తేది ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి

తేది : 15-03-2025 ఇట్లు

పంచాగ్నుల రమేష్
డి.హెచ్.ఆర్ తరఫు అడ్వకేట్
అద్దంకి, బాపట్ల జిల్లా
సెల్ నెం 99487 88290

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము - కోనేటిపురం

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, కోనేటిపురం గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28-03-2025న మధ్యాహ్నం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జతచేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1, 100	
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100
6.	2025-26 సం.నకు ఎలక్ట్రీషియన్ -1,	100

సం//- ఎ.సి.వెంకటేష్ బాబు
గ్రామపంచాయతీ కార్యదర్శి, కోనేటిపురం

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, పెసర్లంక

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, పెసర్లంక గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28-03-2025 న ఉదయం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు ఉదయం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1, 100	
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100

సం//- కె.గణేష్
గ్రామపంచాయతీ కార్యదర్శి, పెసర్లంక

కంభంలో మట్కా జోరు

ప్రజాశక్తి-కంభం

కంభం గ్రామంలో టీ దుకాణాల దగ్గర మొదలుకొని ఎక్కడ చూసినా మట్కా ఆడించే ఏజెంట్ల ఆగడాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. చిన్న చిన్న పనులు చేసుకునే కూలీల దగ్గర నుంచి చదువుకునే విద్యార్థుల వరకు ఈ వ్యసనానికి బానిసలవుతున్నారు. వారు ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మట్కా ఆడుతున్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నా మట్కా వ్యసనానికి బానిసై ఏ పనీ చేయలేకపోతున్నారు. కంభం గ్రామంలో మట్కా ఆటలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. సంబంధిత అధికారులు ఇటువంటి వారిని పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకుంటే కంభం గ్రామంలో మట్కా ఆటకు బానిసైన కొన్ని కుటుంబాలు ఇప్పటికైనా బాగుపడతాయని వారు కోరుకుంటున్నారు. మట్కా ఆట ఆడిస్తున్న ఏజెంట్లు కొన్ని వాట్సప్ గ్రూపులు నడుపుతున్నాయి. ఓ యాప్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చే సమాచారంతో ఇక్కడ ఉన్న ప్రజలకు ఆశ కలిగించి వారి జేబులు కొల్లగొడుతున్నారని సమాచారం. సంబంధిత అధికారులు ఈ మట్కా ఆట ఆపించకపోతే మట్కా ఆడే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉంది. ప్రజలను, వ్యవస్థలను, అధికారులను తప్పుదోవ పట్టించే వారిపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No: 299/2015

Between :

పునాది వెంకటరామిరెడ్డి .... వాది

Vs

రంగన్నపాలెం లక్ష్మీనారాయణ వురఫ్ శేషయ్య మరియు ఇతరులు ...... ప్రతివాదులు

నోటీసు

1) రంగన్నపాలెం అంజమ్మ భర్త లేటు లక్ష్మీనారాయణ వురఫ్ శేషయ్య**(4 వ రెస్పాండెంట్)**

2) రంగన్నపాలెం హనుమంతరావు తండ్రి లేటు లక్ష్మీనారాయణ వురఫ్ శేషయ్య**(5వ రెస్పాండెంట్)**

3) రంగన్నపాలెం ప్రసాద్ తండ్రి లేటు లక్ష్మీనారాయణ వురఫ్ శేషయ్య **(6వ రెస్పాండెంట్)**

4 to 6 రెస్పాండెంట్లు R/o ధర్మవరం గ్రామం మరియు పోస్ట్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ఒకటవ ప్రతివాదిగా చూపబడిన రంగన్నపాలెం లక్ష్మీనారాయణ వురఫ్ శేషయ్య దావా పెండింగులో ఉండగ చనిపోయినందున అతని భార్య కుమారులు/వారసులైన మిమ్ములను I.A.No: 931/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 4 సి.పి.సి ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసులుగా చేర్చమని దాఖలు కాబడిన ఈనెంబర్ పిటిషనులో 4 to 6 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు, అటులనే I.A. No: 930/2024 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సి.పి.సి ప్రకారం చనిపోయిన ఒకటవ ప్రతివాదికి వారసులను ఈదావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబెట్ మెట్ ఆర్డర్‌ను సెట్-ఎసైడ్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ పిటిషనులో 4 to 6 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు మరియు I.A.No:929/2024 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్ -ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటిషన్ గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ వాది దాఖలు చేసిన ఈ నెంబర్ పిటిషను లోను 4 to 6 రెస్పాండెంట్లుగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై నీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 03-04-2025వ తేది ఉదయం 10.30 ని.లకు వాయిదా వేసియున్నందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలపవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి

తేది : 15-03-2025 ఇట్లు

పంచాగ్నుల రమేష్
పిటిషనరు/ వాదితరుపు అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా.
సెల్ నెం 99487 88290

దావా సమను

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 323/2019

Thadikamalla Siva Satyanarayana .... Plaintiff

Vs

Thiruveedhi Pedda Venkateswarlu
Having died his L.Rs.
Thiruveedhi Sudha Rani and 2 others. .... Defendants

To :

D1) - Thiruveedhi Sudha Rani, W/o.Late Thiruveedhi Pedda Venkateswarlu, Aged about 53 years, Hindu

D2) Thiruveedhi Vidya Sagar, S/o.Late Thiruveedhi Pedda Venkateswarlu, Aged about 31 years, Hindu

D3) Thiruveedhi Satyanarayana, S/o.Late Thiruveedhi Pedda Venkateswarlu, Aged about 26 years, Hindu All are Residents of D.No.10-463, Back side of Vijaya Theatre, Markapur Town and Mandal, Prakasam District.

పై నెంబరు దావాలో, వాది దావా పరిహారం నిమిత్తం అనగా 1వ ప్రతివాదికి భర్త మరియు 2, 3 ప్రతివాదులకు తండ్రి అయిన లేట్ తిరువీధి పెద్ద వెంకటేశ్వర్లు వాది వద్ద 14-10- 2015వ తేదీన రూ. 4,00,000/-లు మరియు 14-10-2015వ తేదీన రూ. 2,50,000/-లు నగదు వ్యాపార నిమిత్తం తీసుకొని బాకీపడి 2 ప్రామిసరి నోట్లు వ్రాసియిచ్చి ఉన్నాడు. అయితే తిరువీధి పెద్దవెంకటేశ్వర్లు గారు మరణించి యున్నాడు. ఆయన స్థిరచరాస్తులు మీరు చెందించుకుని అనుభవించుతున్నందున, ఆయన చేసిన బాకీ తీర్చవలసిన బాధ్యత మీపై ఉన్నందున, మీరు బాకీ తీర్చనందున, వాది మీ పైన పై కోర్టులో, పై నెంబరున దావా దాఖలు చేసియున్నాడు. ఇందు విషయమై మీకు పలుమార్లు దావా సమన్లు పంపగా, అవి మీకు ముట్టని కారణము చేత ఈ దినపత్రిక దావా సమను ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా 17-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో మీరు స్వయముగా లేదా అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమందు దావా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 17-04-2025

మార్కాపురం

K.Atchi Reddy,
Advocate for Plaintiff,
Markapur.
Cell No. 9014154583.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P 188/2018

IN

O.S 74/2012

జల్లిపల్లి రంగనాయకులు ..డిహెచ్ఆర్

వర్సస్

బెల్లంకొండ వెంకట సుబ్బమ్మ అలియాస్ గాజుల సుబ్బమ్మ చనిపోతే వారసులు బెల్లంకొండ వెంకట రంగయ్య వగైరాలు .. జేడీఆర్స్

వేలం ప్రకటన

పైనెంబరు అమలు అర్జీ లోని డిక్రీ హెూల్డర్ అమలు అర్జీ పరిహారము రాగోరి పై నెంబరు అమలు అర్జీని జడ్జిమెంటు డెటార్ పైన దాఖలు చేసి అమలు అర్జీ దాఖలా షెడ్యూల్ బిల్డింగ్ మరియు వ్యవసాయ భూమి వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు వాయిదా తేదీ 04-04-2025 కు వేసి వున్నారు. సవాలు దారులు పైతేదీన ఉదయం గం 10-30 నిమిషాలకు పై కోర్టులో హాజరై వేలంలో పాల్గొనవచ్చును. సవాలుదారులు రాని యెడల వేలం నిర్వహించ బడదు. శ్రీకోర్టు వారి నియమ నిబంధనలకు అనుకూలముగా వేలం నిర్వహించబడును.

షెడ్యూలు

ఐటెమ్.1

డోర్ నెంబర్ 5-37 గల ఇల్లు తురిమెల్ల గ్రామ యిలాకా, కంభం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఒంగోల్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ప్రకాశం జిల్లా.

హద్దులు

తూర్పు : బెల్లంకొండ లక్ష్మీదేవి ఇల్లు

దక్షిణము : షేక్ తేరుకాడి మౌలా మిస్కిల్ ఇల్లు

పడమర : బెల్లంకొండ అన్నపూర్ణమ్మ ఇల్లు

ఉత్తరం : రోడ్

ఐటెమ్.2

వ్యవసాయ భూమి, తురిమెల్ల గ్రామ యిలాకా, కంభం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ఒంగోల్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, ప్రకాశం జిల్లా. సర్వే నంబర్. 543, విస్తీర్ణం. 0.86 సెంట్లు, మెట్ట

హద్దులు

తూర్పు: తోట పెద్ద రామయ్య భూమి

దక్షిణము:రాస్తా మరియు ఏర్వ పెద్దకోటయ్య భూమి

పడమర: మల్లెల వెంకట సుబ్బయ్య భూమి

ఉత్తరం: చెన్నకేశవుల సుబ్బయ్య భూమి

వేలం తేదీ: 04-04-2025

ఐటెమ్1)డిహెచ్ఆర్ విలువ రూ 1,00,000-00

ఐటెమ్1)అమీనా విలువ రూ 90,000-00

ఐటెమ్2)డిహెచ్ఆర్/వాది విలువ రూ 90,000-00

ఐటెమ్2)అమీనా విలువ రూ 1,00,000-00

తేదీ: 20-03-2025

స్థలం : గిద్దలూరు ఇట్లు

శ్రీ ఎ.తిరుమల ప్రసాద్,
డిహెచ్ఆర్ తరుపు న్యాయవాది,
గిద్దలూరు
సెల్ నెం. **9393442442**

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, సూరేపల్లి

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, సూరేపల్లి గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28-03-2025న మధ్యాహ్నం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1, 100	
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100
6.	2025-26 సం.నకు ఎలక్ట్రీషియన్ -1,	100

సం//-బి.అనురాధ
గ్రామపంచాయతీ కార్యదర్శి,సూరేపల్లి

'పశ్చిమ ప్రకాశం'పై తీవ్ర నిర్లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజాఉద్యమాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇచ్చిన హామీల సాధనతో పాటు సమస్యల పరిష్కారం కోసం సిపిఎం గురువారంనాడు ఆందోళన చేపట్టింది. వెలిగొండ, మెడికల్ కళాశాల, మార్కాపురం జిల్లా, స్థానిక సమస్యలపై మార్కాపురంలోని సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టింది. అనంతరం కోర్టు కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు రాస్తారోకోను విరమింపజేసేందుకు ప్రయత్నించే నేపథ్యంలో వారికి, నేతలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో కొద్దిసేపు కోర్టు సెంటరులో ఉద్రిక్తత నెలకొంది.

ముందుగా రాస్తారోకోనుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ వెలిగొండకు బడ్జెట్‌లో నామమాత్రపు నిధులు కేటాయిస్తే ఎప్పటికీ పూర్తి కాదన్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24తో ముగియనున్నాయని, సవరించి రూ.2 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. మొదటి సొరంగం పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు పూర్తిచేస్తే 2026లో వచ్చే వరదల సీజన్‌లో వెలిగొండ మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేయవచ్చని అభిప్రాయపడ్డారు. నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలన్నారు. నాలుగేళ్ల క్రితం ప్రకటించిన రూ.12.50 లక్షల ప్యాకేజీతో అంగీకరించేది లేదన్నారు. అప్పటి ధరలకు ఆ ప్యాకేజీ తక్కువేనని, ప్రస్తుత ధరలు, పెరిగిన విలువను బట్టి ప్యాకేజి రూ.20 లక్షలకు పెంచాలని మాబు డిమాండ్ చేశారు. గ్రామాలు ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులను ప్యాకేజీలో అర్హులుగా చేర్చాలన్నారు. నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు. మార్కాపురం ప్రాంతం మెరుగైన వైద్యానికి దూరంగా ఉందన్నారు. మార్కాపురంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు కావడం, నిర్మాణం సగం పూర్తి చేసుకున్న తరువాత కూటమి ప్రభుత్వం రద్దు చేయడం ఏమిటని నిలదీశారు. ప్రభుత్వ ఆధీనంలో మాత్రమే మెడికల్ కళాశాల నిర్వహణ జరగాలన్నారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. ఎప్పుడో చేయాల్సిన జిల్లాను ఇంకా నాన్చడం ఏమిటన్నారు. కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వందల సంఖ్యలో పాల్గొన్న జనంతో కోర్టు కూడలిలో రాకపోకలు స్తంభించాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన విరమించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఎస్‌ఐలు డాక్టర్ రాజమోహన్‌రావు, అంకమరావుతో పాటు పోలీసు సిబ్బంది ఉద్యమకారులతో కొద్దిసేపు తోపులాట జరిగింది. పెనుగులాట కారణంగా కొంత ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఉద్యమకారులు ఆందోళన విరమించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య అధ్యక్షత వహించగా కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం.రఫి, సిపిఎం మార్కాపురం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, గిద్దలూరు ప్రాంతం నుండి టి.ఆవులయ్య, కనిగిరి ప్రాంతం నుండి తోట తిరుపతిరావు, కంభం ప్రాంతం నుండి ఎస్.కె.అన్వర్‌తో పాటు సిపిఎం నాయకులు పి.రూబెన్, జవ్వాజి రాజు, కె.కాశయ్య, షేక్ నన్నేషా, జె.నాగరాజు, గోపిదేశి మల్లయ్య, దొడ్డా సుబ్బారెడ్డి, దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, దావీదు, ఓర్సు అడివయ్య, జనమాల నాగయ్య, వెంకటేశం, ఏనుగుల సురేష్ నాయకత్వం వహించారు.

కుల వృత్తిదారులకు పనిముట్లు అందించాలి

ఎంపీడీవోను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి-నిజాంపట్నం

బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన అధ్యక్షులు పచ్చపట్ల గంగరాజు ఆధ్వర్యంలో నాయకులు గురువారం ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన బీసీలకు రుణాలు అందేలా చూడాలన్నారు. ఆదరణ-3 పథకం కింద అర్హులైన బీసీ కుల వృత్తిదారులకు పనిముట్లు అందించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా యువజన జిల్లా జాయింట్ సెక్రెటరీ బడుగు శివ రాకేష్, మండల యువజన అధ్యక్షులు గాలి రాజు, బడుగు నాగరాజు, మోర్ల ముని, మోర్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, BEJAWADA CHENCHAIAH S/o. VEERASWAMI Residing at Nandanavanam, Jarugumalli Mandalam, Prakasam District-523101, Andhra Pradesh. In that passport my surname spelling mentioned mistakenly as **BEGAWADA** insted of **BEJAWADA** and my residence address mandal name spelling mentioned mistakenly as **JATRUGUMALLI** instead of **JARUGUMALLI** hence after my name is know as **BEJAWADA CHENCHAIAH** and residence Mandal name as **JARUGUMALLI**

దావా సమన్లు

మహారాజశ్రీ చీరాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

ఓ.యస్.నెం.28/2024

బిట్వీన్ :

కొండపల్లి మేరీ మార్గరెట్ వగైరాలు. **... వాదులు**

మరియు

పల్లికొండ మరియమ్మ వగైరాలు. **... ప్రతి వాదులు**

టు,

3వ ప్రతివాది : పల్లికొండ అజయ్, తండ్రి. లేటు శ్రీనివాసరావు, నివాసం. డోర్ నెం.7-42, రచ్చబండ దగ్గర, కొత్తపేట గ్రామం, వేటపాలెం మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు సమన్లు పంపిచినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.**03-04-2025**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు **ఉ.గం. 10-30ని.**లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది : 03-04-2025

పోకల వెంకటేశ్వర్లు,
వాదులు తరపు న్యాయవాది,
గుంటూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No : 53/2024

IN

O.S.No : 89/2002

మేకల లక్ష్మీ దేవి .. డి.హెచ్.ఆర్

వర్సస్

కోటా జగన్నాధం
అలియాస్ జంగీటి సుబ్బమ్మ .. జె.డి.ఆర్

To,

జె.డి.ఆర్ చిరునామా

కోటా జగన్నాధం అలియాస్ జంగీటి సుబ్బమ్మ
భర్త లెట్ ఆనంద రావు, 80 సం.లు,
హిందూ,కూలి, 4వ వార్డు, కంసాలి వీధి,
గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు అర్జీలోని డిక్రీహోల్డర్ నీ పై అమలు అర్జీని దాఖలు చేసినందున, సదరు అమలు అర్జీలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 21-03-2025వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమందు సదరు అమలు అర్జీని విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No:200/2022

Between:

మాకినేని అనంతలక్ష్మి ... వాది

Vs

కొండపల్లి శ్రీశైలం (డైడ్) L.R.S
K. వెంకటరమణ మరియు ఇరువురు
.......ప్రతివాదులు

To

D-2) కొండపల్లి వెంకటరమణ
W/o లేటు శ్రీశైలం, Door No: 7-316,
రాజుగారిపాలెం గ్రామం, మరియు పోస్ట్,
మార్టూరు మండలం,బాపట్ల జిల్లా
(2వ ప్రతివాది)

D-3) దాలి జ్యోతి W/o కొండయ్య
Door No : 7-320, రాజుగారిపాలెం గ్రామం
మరియు పోస్ట్, మార్టూరు మండలం,
బాపట్ల జిల్లా **(3వ ప్రతివాది)**

D-4) కొండపల్లి తిరుపతయ్య
S/o లేటు శ్రీశైలం, Door No: 7-316,
రాజుగారిపాలెం గ్రామం మరియు పోస్ట్, మరియు
మండలం, బాపట్ల జిల్లా. **(4వ ప్రతివాది)**

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో 2 to 4 ప్రతి వాదులుగా చూపబడిన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందునా ఈ పత్రిక ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 03-04-2025వ తేది ఉదయం 10.30 ని.లకు పైకోర్టు వారియదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపువలెను లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి :

తేది: 15-03-2025 ఇట్లు

పంచాగ్నుల రమేష్
వాది తరపు అడ్వకేట్,
అద్దంకి,బాపట్ల జిల్లా.
సెల్ నెం **99487 88290**

గూడ్స్ రవాణాతో మరింత మేలు

(మొదటిపేజీ తరువాయి)

పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివద్ధి చెందిందని అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ ట్రైన్లు నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ కు వచ్చిన ట్రైన్ ను జెండా ఊపి జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విబి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ పూర్తి చేయాలి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రేషన్ కార్డులలో కొంతమంది సభ్యుల ఈ కేవైసీ పూర్తి కాలేదని వారందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ ఓంకార్ తెలిపారు. ఈ మేరకు గురువారం రేషన్ డీలర్లకు ఈ కేవైసీ పెండింగ్లో ఉన్న కార్డుదారుల జాబితాలను అందజేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద రేషన్ డీలర్లకు పెండింగ్ ఈ కేవైసీ గురించి సమావేశం నిర్వహించారు. ఈనెల 28వ తేదీలోగా ఈ కేవైసీ పూర్తి చేయకపోతే వారికి రేషన్ బియ్యం పంపిణీ నిలిపివేయబడు తుందని తహశీల్దార్ పద్మావతి తెలిపారు. రేషన్ డీలర్లు అందరూ తమ షాపు పరిధిలో పెండింగ్ జాబితాలను పరిశీలించి వెంటనే ఈ కేవైసీ చేయించేలా చూడాలని కోరారు. సమావేశంలో రేషన్ డీలర్లు టి.రవిచంద్ర రెడ్డి, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము, అనంతవరం

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం. 13/2025 **తేది: 15/03/2025**

బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, అనంతవరం గ్రామపంచాయతీకి ఈ దిగువ తెల్పిన షెడ్యూల్‌లో చూపిన సామానులు సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే ది. 25-03-2025వ తేదీ బుధవారం మధ్యాహ్న 3-00 గం.ల వరకు స్వీకరించబడి అదేరోజు 3-30 వరకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్‌లో తెలిపిన ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరుకు జతపరచవలెను. తర వివరములకు ఆఫీసు పనిచేయు వేళల యందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	టెండరు వివరములు	ధరావత్తు రూ॥
1.	2025-26 సం॥నకు పబ్లిక్ హెల్త్ సామాన్లు సప్లయి చేయుట	200-00
2.	2025-26 సం॥నకు మంచినీటి పంపుల విడి భాగములు సప్లయి చేయుట	200-00
3.	2025-26 సం॥నకు పిడబ్ల్యుఎస్ సామాన్లు సప్లయి చేయుట	200-00
4.	2025-26 సం॥నకు స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుట	200-00
5.	2025-26 సం॥నకు గ్రామపంచాయతీ ఏరియాలో ఆర్‌సిసి పార్కింగ్ బెంచీలు ఏర్పాటు చేయుట	200-00
6.	టెండరు స్వీపరు పోస్టు-1 జీతం - 8500	200-00
7.	టెండరు ఎలక్ట్రీషియన్‌పోస్టు-1 జీతం - 5500	200-00
8.	టెండరు ట్యూబ్‌వెల్ మెకానిక్ పోస్టు-1 - జీతంం -550	200-00

స॥ సర్పంచ్
గ్రామపంచాయతీ,అనంతవరం

సం॥ బి.ఉమామహేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ,అనంతవరం

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, పెదలంక

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, పెదలంక గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28-03-2025న మధ్యాహ్నం 1:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 2:00 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1,	100
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-2	100

సం//-బి.అనురాధ
గ్రామపంచాయతీ కార్యదర్శి, పెదలంక

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, చింతమోటు

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, చింతమోటు గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28-03-2025న మధ్యాహ్నం 1:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 2:00 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జతచేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100

సం//- కె.గణేష్
గ్రామపంచాయతీ కార్యదర్శి,చింతమోటు

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, ఆళ్ళమూడీ

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, ఆళ్ళమూడి గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28.3.25 న మధ్యాహ్నం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100
5.	2025-26 సం.నకు ఎలక్ట్రీషియన్ -1	100

సం//- పి. ప్రదీప్ కుమార్,
గ్రామపంచాయతీ కార్యదర్శి, ఆళ్ళమూడీ



కాలనీవాసులతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

తాగునీరు లేక అవస్థలు పడుతున్నాం

ప్రజాచైతన్య యాత్రలో దళితుల ఆవేదన

ప్రజాశక్తి-కొల్లూరు

తాగునీరు కూడా లేక అవస్థలు పడుతున్నామని కొల్లూరులోని ఎస్సీ కాలనీవాసులు ప్రజాచైతన్య యాత్రలో సీపీఎం నేతల ఎదుట మొరపెట్టుకున్నారు. సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్రలో భాగంగా గురువారం సాయంత్రం కొల్లూరు మండలం కేంద్రమైన దళితవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ చేతిపంపుల నుంచి వచ్చే నీటిని వాడుకుంటున్నామని, వేసవికాలంలో బోరు నుంచి నీళ్లు రావని దీంతో ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. కొల్లూరు దళితవాడలో మంచినీటి ట్యాంకును నిర్మించాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, కొల్లూరు మండల కమిటీ సభ్యులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న మహేంద్ర నాథ్

మత్స్యకారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చీరాల

తెలుగుదేశం పార్టీ మత్స్యకారులకు అన్నివేళలా అండగా ఉండి వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి ఎం.మహేందర్ నాథ్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులు ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య వాడరేవులో టూరిజం డెవలప్మెంట్ కొరకు ప్రణాళిక గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రతిపాదనను పంపారన్నారు. వాడరేవు తీరంలో పోర్ట్ ఏర్పాటు కోసం సంబంధిత శాఖ మంత్రులతో అధికారులతో పాటికే చర్చించడం జరిగిందన్నారు. ముఖ్యంగా చేపల వేట నిషేధ కాలంలో వారి జీవనోపాధిని కాపాడటం కూటమి ప్రభుత్వ లక్ష్యంగా మత్స్యకారులకు భరోసా కింద రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. మోటర్ పడవ యజమాని నెలకు 300 లీటర్ల వరకు సబ్సిడీ, లీటరుకు తొమ్మిది రూపాయలు డీజిల్ సబ్సిడీని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిక్కి నారాయణరావు, పిన్ని పోయిన రామకృష్ణ, వాడరేవు సచివాలయ ఫిషరీస్ సిబ్బంది మరియు టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు మంచినీటి పథకానికి రూ.97.30 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు పంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పథకానికి రూ.97.30 లక్షల గ్రాంట్ జల్ జీవన్ మిషన్ నుంచి మంజూరైనట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సిఫార్సు మేరకు విడుదలైన నిధులతో గ్రామంలో అవసరమైన అదనపు బోర్లు, పంపు హౌస్‌లు, పైపులైను ఏర్పాటు పనులకు ఈ నిధులు వినియోగించనున్నట్లు సాయిబాబా తెలిపారు. త్వరలో గ్రామీణ నీటి సరఫరా విభాగ అధికారులు టెండర్లు పిలిచి ఈ మేరకు పనులను ప్రారంభించనున్నట్లు ఆయన వివరించారు. నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యులు ఆనంద్ బాబుకు, కూటమి ప్రభుత్వానికి, గ్రామీణ నీటి సరఫరా విభాగ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఎం నేత నరసింహారావు మృతి

ప్రజాశక్తి-భట్టిప్రోలు



నరసింహారావుకు నివాళులర్పిస్తున్న రమాదేవి

రైతాంగ ఉద్యమాల్లో, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని సిపిఎం అభివృద్ధికి కృషి చేసిన మోటూరు నరసింహారావు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన నరసింహారావు భౌతిక కాయానికి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ డి.రమాదేవి పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. రైతు కుటుంబంలో జన్మించినా పార్టీ సభ్యుడిగా తుది శ్వాస వరకు కొనసాగారని, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ నరసింహారావు భార్య మోటూరి సీతాదేవిని జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయించారని ఆమె తెలిపారు. రైతు సంఘ నాయకులు పి.నరసింహారావు, జిల్లా నాయకులు వేములపల్లి వెంకట రామయ్య, రామస్వామి, బిఎల్‌కే ప్రసాద్, సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, భట్టిప్రోలు మండల కార్యదర్శి జి.సుధాకర్, మండల సభ్యులు మురుగుట సత్యనారాయణ, పి.మనోజ్, దీపాల సత్యనారాయణ, గోళ్ళ నాగరాజు, బోనిగల సుబ్బారావు, బి.ఆగస్టిన్, తోడేటి సురేష్ తదితరులు నరసింహారావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీడీవో

డ్రైనేజీ, వాకింగ్ ట్రాక్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఇంకొల్లు గ్రామ ప్రధాన రక్షిత నీటి చెరువైన నాగుల చెరువుకు ఉత్తరపు వైపున డ్రైనేజీ నిర్మాణానికి మరియు తూర్పు వైపున చెరువు చుట్టూ మధ్యలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంకొల్లు సర్పంచ్ ఏజర్ల ప్రసన్నలక్ష్మి, ఎంపీడీవో జి.శ్రీనివాసరావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. డ్రైనేజీ నిర్మాణం కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్ నుంచి ఇంకొల్లు పశువుల ఆసుపత్రి మీదుగా స్మశాన వాటిక డొంకలోకి ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా రూ.34 లక్షలు మంజూరైనట్లు ఏఈ జ్యోతి తెలిపారు. అదేవిధంగా వాకింగ్ ట్రాక్‌కు పంచాయతీరాజ్ నిధులు రూ.12 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ఈపాటికి చెరువును ఉత్తరం వైపు సర్వే నిర్వహించామన్నారు. విద్యుత్ శాఖ ద్వారా పాత విద్యుత్ స్తంభాల తొలగించి, కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏ.వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి, టీడీపీ నాయకులు వలేరు మార్క్, కరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ వ్యాగన్ ఏర్పాటుతో మరింత అభివృద్ధి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ శివరాం ప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల



మాట్లాడుతున్న శివరాం ప్రసాద్

రైల్వేస్టేషన్‌లో గూడ్స్ వ్యాగన్ పాయింట్ ఏర్పాటుతో బాపట్ల మరింతగా అభివృద్ధి చెందుతుందని బాపట్ల తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ కోళ్ళపూడి శివరాం ప్రసాద్ అన్నారు. గురువారం బాపట్ల రైల్వే స్టేషన్‌లో గూడ్స్ వ్యాగన్ పాయింట్‌ను అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1982లోనే ఇక్కడ రైలు ద్వారా సరుకు ఎగుమతి, దిగుమతులకు గూడ్స్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో దాని ప్రాధాన్యత తెలియక వదిలేశారన్నారు. తిరిగి 43 ఏళ్ల తర్వాత గూడ్స్ వ్యాగన్ పాయింట్ ఫుల్ ర్యాక్‌గా అభివృద్ధి చెందే విధంగా ఇక్కడ ఏర్పాటు చేయటం ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇక్కడి నుండి రైలు వ్యాగన్ల ద్వారా ధాన్యం, బియ్యం, అపరాలు రవాణాతో ఈ ప్రాంతానికి మేలు జరుగుతుందన్నారు. రైల్వే వ్యాగన్ పాయింట్ ఏర్పాటుకు కృషి చేసిన కర్లపాలెం భారత ఆహార సంస్థ గిడ్డంగుల నిర్వాహకులకు, రైల్వే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, కర్లపాలెం భా రత ఆహార సంస్థ గిడ్డంగుల నిర్వాహకులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకు ఉద్యోగుల బైకు ర్యాలీ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ: బ్యాంకుల్లో అన్ని కేడర్ల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, వారానికి ఐదు రోజులు పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24, 25 తేదీలలో దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం నాడు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఒక ప్రకటనలో తెలిపింది. బ్యాంకుల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (9 యూనియన్లు) కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్, పలు యూనియన్ నేతలు వి శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసరావు,రాజేష్ ఖన్నా, సుబ్రహ్మణ్యం, ఉమా శంకర్, సుబ్బారావు, ఎస్.కె హసన్, బ్రహ్మానాయుడు, బ్రహ్మయ్య ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు తులశీరామ్ థియేటర్ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి అద్దంకి బస్టాండ్, పాత మార్కెట్ సెంటర్, చర్చి సెంటర్, ప్రకాశం భవన్ మీదుగా నెల్లూరు బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

సీనియర్ న్యాయవాది రామస్వామి మృతి



రామస్వామి (ఫైల్)

ప్రజాశక్తి-అద్దంకి: ప్రకాశం జిల్లా పల్లామల్లి గ్రామానికి చెందిన అన్నమనేని రామస్వామి ఉన్నత చదువులు చదివి న్యాయ శాస్త్రంలో పట్టా తీసుకొని వృత్తి రీత్యా అద్దంకి కోర్టులో 1983 నుంచి న్యాయవాదిగా కొనసాగుతూ అద్దంకిలో స్థిరపడ్డాడు. ఈయన హైదరాబాదులో మృతి చెందగా పట్టణంలోని తన నివాసానికి ఆయన మృత దేహాన్ని తరలించారు. గురువారం అద్దంకిలో అంతక్రియలు నిర్వహించారు. ఆయన మృతి చెందిన విషయం తెలుసుకున్న న్యాయవాదులు, స్నేహితులు బంధువులు రామస్వామి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామస్వామి మృతి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ రామస్వామితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలంలోని పల్లామల్లి గ్రామానికి చెందిన అన్నమనేని వీరయ్య - రంగమ్మలకు రామస్వామి జన్మించాడు. ప్రాథమిక విద్య స్వగ్రామంలో, హైస్కూల్, కాలేజీ విద్య ఒంగోలులోని పివిఆర్ హైస్కూల్‌లో చదువుకొని డిగ్రీ గుంటూరులో, లా విశాఖ పట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో చదువుకున్నాడు. 1961లో బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం నమోదు చేసుకొని జూనియర్ లాయరుగా కరువాది వెంకటేశ్వర్లు దగ్గర కొంత కాలం పని చేసి స్వతంత్రంగా 1983లో ఒంగోలులోని మునసబు, జిల్లా కోర్టులో ప్రాక్టీస్ చేస్తూ అద్దంకిలో స్థిరపడ్డాడు.

కూలీలను అడ్డుకోవడం తగదు

ఇసుక రీచ్ సమస్యపై తహశీల్దార్‌ను కలిసిన అశోక్‌బాబు



తహశీల్దార్‌తో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి-కొల్లూరు

ఇసుక రీచ్‌లోకి కూలీలను రాకుండా టీడీపీ నాయకులు అడ్డుకోవడం తగదని వేమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. జువ్వలపాలెం గ్రామస్తులను ఇసుక రీచ్‌లోకి రాకుండా అడ్డుకోవడంపై గురువారం వేమూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు తహశీల్దార్ వెంకటేశ్వర్లును కలిసి చర్చించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు ఇంతకు ముందు ఇసుక రీచ్‌లో లోడింగ్ చేసుకునే అవకాశాలు ఉండేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుకను ప్రవేశపెట్టి ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ఇసుక మొత్తం తమ పార్టీ నాయకులు దోచుకునే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కూటమి నేతల దాష్టీకంతో జువ్వలపాలెం దళిత కాలనీకి చెందిన కూలీలను ఇసుక రీచ్‌లో లోడింగ్ చేయడానికి రానీకుండా అడ్డుకొని యంత్రాలతో లోడింగ్ చేస్తున్నారని దీనివలన కార్మికుల కుటుంబాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నాయని ఆయన తెలిపారు. వెంటనే పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని తహశీల్దార్‌ని కోరారు. అనంతరం అశోక బాబు కూలీలతో కలిసి ఇసుక రీచ్‌లోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లేబర్ అధికారినంటూ బెదిరింపులు

ప్రజాశక్తి-బాపట్ల

లేబర్ అధికారినంటూ వాటర్ ప్లాంట్ల యజమానులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్న ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాపట్ల వాటర్ ప్లాంట్ల సంఘం అధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు.. బాపట్లలోని బాపట్లలో కొన్ని వాటర్ ప్లాంట్‌ల యజమానులను 8074385658 నంబర్ నుంచి ఓ అజ్ఞాత వ్యక్తి ఫోన్ చేశాడు. నా పేరు సంజ్ నాయుడు అని, మీ ప్లాంటుకు లేబర్ సర్టిఫికెట్ లేదని, సీజ్ చేయాలని మీకు షోకాజ్ నోటీసు వచ్చిందని బెదిరించాడు. షోకాజ్ నోటీసు వెనక్కి తీసుకోవాలంటే డబ్బులు ఫోన్‌పే చేయాలని చెప్పారు. ఇలాగే ఓ వాటర్ ప్లాంట్ యజమాని నుంచి ఫోన్ ద్వారా డబ్బులు కాజేశాడు. పట్టణంలో పలువురు వాటర్ ప్లాంట్‌ల యజమానులకు ప్లాంట్‌కు సంబంధించి అనేక అవకతవకలు ఉన్నాయని ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నాడు. అమౌంట్ ఫోన్‌పే చేస్తే మీకు షోకాజ్ నోటీసులు క్యాన్సిల్ చేయిస్తానని చెప్పాడు. ఈ విషయమై బాపట్ల సహాయ కార్మిక అధికారి సాయి లక్ష్మిని ఫోన్లో వివరణ కోరగా మా ఆఫీస్‌లో ఎవరూ లేరని సాయి లక్ష్మి చెప్పినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ విషయమై ప్లాంట్ యజమానులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన రెండు ఫోన్ నెంబర్లు ట్రేస్ చేయగా గుంటూరులోని నగరం పాలెం అని తేలినట్లు వేజెండ్ల వివరించారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- వెలిగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలి
- పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి
- ప్రజా చైతన్య యాత్రలో ముందుకొచ్చిన సమస్యలు పరిష్కరించాలి
- సిపిఎం ధర్నాలో వక్తలు



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెనుకబడిన జిల్లాగా గుర్తించిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని, వెలిగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడారు. సిపిఎం దశాబ్దకాలం అనేక ఉద్యమాలు, జైలుశిక్షల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రకాశాన్ని వెనుకబడిన జిల్లాగా ప్రకటించినట్లు తెలిపారు. అయితే జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపే దిశగా నిధులు కేటాయించలేదని తెలిపారు. పాలకవర్గాలు సైతం జిల్లా అభివద్ధిని విస్మరించారని దుయ్యబట్టారు. జిల్లా అభివద్ధి చెందాలంటే నిధులు కేటాయించా లన్నారు. దామాషా ప్రకారం నిధులు రాబట్టేందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ప్రజాభివద్ధిని విస్మరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గ్రానైట్, ఆక్వా, పొగాకు వంటి వనరుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా రూ. 20 వేల కోట్లు జమ అవుతున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజానీకానీకానికి చెందిన ఈ సంపదలో జిల్లా వాటాగా రూ.10 వేల కోట్లు ఒకే విడత ప్యాకేజీగా అందిస్తే జిల్లాలోని వెలుగొండ, సంగమేశ్వరం, పాలేటిపాడు, గుండ్లకమ్మ వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయం అభివద్ధి చెందుతుందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పారిశ్రామికంగా అభివద్ధి పొంది జిల్లా అన్నింటా ప్రగతిని సాధిస్తుందన్నారు. సాగునీటి వనరులు లేక వ్యవసాయం అభివద్ధి చెందక ఉపాధి అవకాశాలు కరువై ఏటా 5 లక్షల మంది ఉపాధి కోసం వలస పోతున్నట్లు తెలిపారు. రాజధాని నిర్మాణానికి రాష్ట్రం రూ.46 వేల కోట్ల అప్పు చేయటం ప్రజలకు భారంగా పరిణమిస్తుందని, కేంద్రం ప్రకటించిన రూ.లక్ష కోట్ల గ్రాంట్ కోసం ముఖ్యమంత్రి కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ, ఉపాధి, పారి శ్రామికంగా వెనుకబడిన ప్రకాశం జిల్లా బీపీ,షుగర్ వంటి వ్యాధుల్లో అగ్రభాగాన ఉందన్నారు. ఉపాధి అవకాశాలు కరువై మానసిక ఒత్తిడికి గురైన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల పక్షం వహించాలన్సిన జిల్లా ప్రజాప్రతినిధులు తమ స్వార్ధ ప్రయోజనాలు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం జిల్లా అభివద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించి ప్రజలను మభ్య పెట్టారని దుయ్యబట్టారు. జిల్లాలో గుండ్లకమ్మ, పాలేరు, మన్నేరు,మూసి వంటి నదుల ద్వారా ఏటా 150 టిఎంసిల నీరు వర్షాకాలంలో సముద్రంలో వృథాగా కలుస్తుందన్నారు. ఆయా నదుల పై సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాల్సిన డిమాండ్ చేశారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్ కోసం వేలాది ఎకరాలు సేకరించిన ప్రభుత్వం ఆ భూములను బీళ్ళుగా మార్చినట్లు తెలిపారు. ఒక్క పరిశ్రమను స్థాపించకపోవడం విచారకరమన్నారు. మూడేళ్ల క్రితం జిల్లాకు ప్రకటించిన ఆంధ్రకేసరి యూనివర్సిటీకి తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్ల యూనివర్సిటీ రూపురేఖలు ఏర్పడలేదన్నారు. ఈనెల 8 నుంచి 17 వరకు ప్రజా చైతన్య యాత్రలో ప్రజలు లేవనెత్తిన తాగునీరు, పారిశుధ్యం ,ఇళ్ల స్థలాలు వంటి సమస్యలు అపరిష్కతంగానే ఉన్నాయని తెలిపారు. పాలకవర్గం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు . దర్శిలో డ్రైవింగ్ స్కూల్, కొత్తపట్నంలో హార్బర్, పాకల బీచ్ పథకాలు ఎన్నికల హామీలుగా మిగిలాయని తెలిపారు. మార్కాపురంలో మెడికల్ కాలేజీ నిర్మాణ అర్ధంతరంగా పనులు నిలుపు చేయడం దారుణమన్నారు. తాగునీరు, పారిశుధ్యఇళ్ల స్థలాలు సమస్యలు పరిష్కరించాలని కోరారు.

సిపిఎం సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, జిల్లా కమిటీ సభ్యులు పి. వెంకటరావు, కెజి.మస్తాన్, కంకణాల రమాదేవి, పెంట్యాల కల్పన మాట్లాడుతూ ట్రిపుల్ ఐటి కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే పనులు పూర్తిచేయాలన్నారు. కనిగిరి ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు. పొగాకు,మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయించి రుణ సదుపాయం కల్పించాలన్నారు. టిడ్కో ఇళ్ళను సత్వరం పూర్తి చేయించి లబ్ధిదారులకు అందించాల కోరారు. ఒంగోలు పట్టణ పరిధిలోని పేదలందరికీ రెండేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జుజ్జూరు జయంతి బాబు, కాలం సుబ్బారావు, వి.బాలకోటయ్య, బంకా సుబ్బారావు, వెల్లంపల్లి ఆంజనేయులు, టంగుటూరు రాము, ఉబ్బా ఆదిలక్ష్మి, పల్లాపల్లి ఆంజనేయులు, కిలారి పెద్దబ్బాయి,టి.శ్రీకాంత్, ఎస్,స్వామిరెడ్డి, నెరుసుల వెంకటేశ్వర్లు, వి.మోజస్, తంబి శ్రీనివాసులు, టి.మహేష్, కెఎఫ్,బాబు, ఎస్‌డి.హుస్సేన్, కంకణాల వెంకటేశ్వర్లు, ఎస్‌కె.అమీర్, ఉబ్బా వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాసులు పాల్గొన్నారు.

'వెలిగొండ' పట్ల నిర్లక్ష్యం విడనాడాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -కనిగిరి

వెలిగొండ ప్రాజెక్టు పట్ల పాలకులు నిర్లక్ష్యం విడనాడాలని కోరుతూ సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి. కేశవరావు అధ్యక్షతన గురువారం నిరసన తెలిపారు. తొలుత పట్టణంలోని ప్రధాన వీధులలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. అనంతరం కనిగిరి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు తక్షణమే రూ.2 వేల కోట్లు కేటాయించాలన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రాంతం అభివద్ధి చెందాలంటే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు జిల్లాకు వచ్చినప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సెప్టెంబర్ లోపు తగు చర్యలు తీసుకోవాలన్నాచేయాలన్నారు. లేకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించి పాలన స్తంభింపజేస్తామని ఆయన హెచ్చరించారు. మార్కాపురాన్ని జిల్లా కేంద్రగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కనిగిరి, దర్శి, మార్కాపురం ప్రాంతాలలో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్‌ను అభివద్ధి చేయాలని కోరారు. కనిగిరిలో వలసల నివారణకు పరిశ్రమలు స్థాపించాలని కోరారు. పాలేటి పల్లి రిజర్వాయర్‌కు సంబంధించి పెండింగ్ కాల్వ పనులు పూర్తి చేయాలన్నారు. ట్రిపుల్ ఐటీ కళాశాలను, నడికుడి శ్రీకాళహస్తి రైల్వేలైన్, నిమ్స్ పనులు పూర్తి చేయాలని కోరారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రమేష్, ఊసా వెంకటేశ్వర్లు, కె.మాల్యాద్రి, సందు వెంకటేశ్వర్లు, ఆర్మాల కొండయ్య, బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె.ఖాదర్‌బాషా, పిల్లి తిప్పారెడ్డి, పి.మహేష్, పిచ్చయ్య, తిరుపతి రెడ్డి, నరేంద్ర, ఎస్‌కె. బషీరా, శాంత కుమారి, ప్రసన్న, ఆర్.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డిని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ప్రజాశక్తి- మార్కాపురం

మత్స్యకార పథకాల అమలుపై ఒంగోలు ఎంపీ మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో గత ఐదేళ్ళ కాలంలో ప్రాజెక్టుల అమలు, కేటాయించిన నిధులు, లబ్ధిదారుల నైపుణ్య పెంపుకు అవగాహన కార్యక్రమాల అమలుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ సహాయ మంత్రి జార్జ్ కురియన్ సమాధానమిస్తూ కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని 2020-21 నుంచి 2024-25గా వరకూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ, చేపల ఉత్పత్తిదారుల అభివద్ధికి 39 రకాల యూనిట్లకు రూ.2,399 కోట్ల వ్యయంతో పనులకు ప్రతిపాదనలు ఆమోదించా మన్నారు. అందులో రూ.559 కోట్లు కేంద్రం వాటాయని తెలిపారు. గత ఐదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 3,17,558 మత్స్యకారులు లబ్ధిపొందినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 13,203 మంది లబ్ధి పొందారన్నారు. 525 మత్స్యకారులకు శిక్షణ, 7,750 మందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 30,345 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. అందులో 19,441 యూనిట్లు పూర్తయ్యాయని తెలిపారు. కేంద్ర మత్స్య మంత్రిత్వ శాఖ, పశు సంవర్ధక, పాడిపరిశ్రమ శాఖలు 'శిక్షణ- అవగాహన- ప్రకటన - సామర్థ్యం పెంపు' కార్యకలాపాలను 100 శాతం కేంద్ర సహాయంతో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు పర్యవేక్షిస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ఎఆర్ ఎస్ఐ రవికుమార్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన ఐజి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓ ఇంజినీరింగ్ కళాశాలలో డబ్బులు వసూలు చేసి సొంతానికి వాడుకున్నట్లు అభియోగం నిర్ధారణ కావటంతో ఆర్మ్ రిజర్వ్‌డ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.రవికుమార్‌ను సస్పెండ్ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎఆర్ ఎస్ఐ రవికుమార్ ఒంగోలు నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యానికి తాను తాలూకా ఎస్ఐనని, పోలీసుల అధికారుల సంఘ సమావేశ నిర్వహణకు డబ్బులు ఇవ్వాలని కోరారు. దీంతో కళాశాల యాజమాన్యం రూ.2 లక్షలు అందజేసింది. ఈ నిధులను రవికుమార్ సొంతానికి వినియోగిం చుకున్నాడు. అదే విధంగా రెండు కళాశాలల వద్ద డబ్బులు అడిగినట్లు సమాచారం. ఓ అవగాహన సదస్సులో పాల్గొన్న తాలూకా సిఐ అజయ్‌కుమార్‌కు ఈ విషయం తెలిసింది. దీంతో ఈ ఘటనపై విచారణ జరిపి ఎస్‌పి ఏఆర్ దామోదర్‌కు నివేదికను సమర్పించారు. ఎఆర్ ఎస్ఐ కళాశాల యాజమాన్యం వద్ద డబ్బులు తీసుకున్నట్లు నిర్ధారణ కావటంతో క్రమశిక్షణా చర్యల కోసం గుంటూరు రేంజ్ ఐజికి జిల్లా ఎస్‌పి నివేదికలు పంపారు. దీంతో ఎఆర్ ఎస్ఐ రవికుమార్‌ను సస్పెండ్ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజి గురువారంఉత్తర్వులు జారీ చేశారు.

తుంగూడు ఘాట్ రోడ్డును వెడల్పు చేయాలి

- సింగిల్ రోడ్డుతో పెద్దవాహనాలకు ఇబ్బందులు
- బిఎస్ఎన్ఎల్ వైరుకోసం తీసిన గోతులతో ఇబ్బందులు
- రోడ్డు వినియోగంలోకి తేవాలని ప్రజల అభ్యర్థన

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని తుంగూడు ఘాట్ రోడ్డును వెడల్పు చేసి రాకపోకలకు అనుకూలంగా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రమైన సిఎస్ పురం నుండి గిద్దలూరు, బేస్తవారిపేట ప్రాంతాలకు వెళ్లేందుకు ఘాట్ రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే సింగిల్ రోడ్డు కావడంతో పెద్దపెద్ద వాహనాలు ఆ రోడ్డుపై ప్రయాణించడానికి వీలు లేకుండా పోయింది. కనీసం బస్సులు కూడా నడవడానికి ఆ రహదారి ఉపయోగంలో లేకుండా పోయింది. వర్షాకాలం వస్తే కొండ చరియలు రోడ్డుపై అడ్డంగా పడి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా ఏర్పడుతున్నది. ఘాట్ రోడ్‌లో వెళ్లేటప్పుడు ఎదురు వాహనాలు వచ్చినప్పుడు పక్కకు తప్పుకోవడానికి కూడా మార్జిన్ లేకపోవడం వల్ల వాహనదారులు ఆ రోడ్డుపై ప్రయాణించడానికి ఇబ్బందికరంగా ఉంటున్నదని తెలిపారు. పామూరు, సిఎస్‌పురం మండల ప్రజలు, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి, సీతారాంపురం తదితర మండలాలకు చెందిన ప్రజలు గిద్దలూరు, నంద్యాల, బెస్తవారిపేట, మార్కాపురం తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ ఘాట్ రోడ్డు ద్వారా ప్రయాణిస్తే చాలా దగ్గరగా ఉంటుంది. సిఎస్ పురం, సీతారాంపురం మండలాలకు చెందిన ప్రజలు డిజిపేట నుండి కోనపల్లి మీదుగా గిద్దలూరుకు ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారు. ఈ ప్రాంతాల ప్రజలు గిద్దలూరు ప్రాంతాలకు వెళ్లాలంటే కనిగిరి వెళ్లి అక్కడి నుండి బేస్తవారిపేట మీదుగా గిద్దలూరుకు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అదే డిజిపేట మీదుగా తుంగూడు ఘాట్ రోడ్‌లో ప్రయాణం చేస్తే గిద్దలూరుకు 40 నుండి 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. రూ.కోట్లు వెచ్చించి ఘాట్ రోడ్డు నిర్మాణం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పలువురు విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు, చిన్న చిన్న వాహనాలు తప్ప పెద్దవాహనాలు


తుంగూడు ఘాట్ రోడ్డు

ఆ రోడ్డు గుండా ప్రయాణించడానికి వీలు లేకుండా పోయింది. గతంలో గిద్దలూరు నుండి పామూరు వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఉదయగిరి వరకు కూడా ఈ మార్గం గుండా బస్సును ఏర్పాటు చేస్తారని ప్రజలు చర్చించుకునేవారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగేటప్పుడు చాలామంది ప్రజలు బస్సు సౌకర్యం కలుగుతుందని ఆశగా ఎదురు చూశారు. కానీ నేటి వరకు ఆ మార్గంలో ఒక్కసారి కూడా ఆర్టీసీ బస్సు ప్రయాణించిన దాఖలాలు లేవు. ఎందుకంటే ఘాట్ రోడ్ మొత్తం మలుపులు ఎక్కువగా ఉండటం బస్సులు తిరిగేంత ప్రదేశం లేకపోవడం వల్ల బస్సు రవాణా సౌకర్యం లేకుండా పోయింది. దాదాపు పది కిలోమీటర్లు పైగానే ఘాట్ రోడ్డు ఉండటం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే అవకాశం లేకుండా పోయింది. చిన్న వాహనాలు తప్ప పెద్ద వాహనాలు క్రాస్ అవటానికి అవకాశం లేదు. ఘాట్ రోడ్డును వెడల్పు చేస్తే తప్ప ఈ ప్రాంత ప్రజల ఆశలు నెరవేరవని చెప్పవచ్చు. వర్షాకాలంలో రోడ్డుపైన కొండ రాళ్లు విరిగిపడిపోయి ఉండటం వల్ల ద్విచక్ర వాహనాలు తప్ప ఏ వాహనం ప్రయాణించడానికి వీల్లేకుండా పోతున్నది. రోడ్డు నిర్మించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు నిధులు మంజూరు చేసి ఘాట్ రోడ్డును వెడల్పు చేసి గిద్దలూరు ప్రాంతం నుండి సిఎస్ పురం, పామూరు, సీతారాంపురం, ఉదయగిరి ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పక్కనే మట్టి, రాళ్ల కుప్పలు

ఇటీవల కాలంలో మండలంలోని దేవకమ్రి గ్రామం వరకు బిఎస్ఎన్ఎల్ వారు పైప్ లైన్ నిమిత్తం ఘాట్ రోడ్‌లో గుంతలు తీసి సరిగా పూడ్చకుండా అలానే వదిలేశారు. దీనితో చిన్న చిన్న వాహనాలు ప్రయాణించేటప్పుడు మార్జిన్ వెంబడి సరిగా చదును చేయకపోవడంతో రాళ్ళు, మట్టి కుప్పలు ఉండటం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఘాట్ రోడ్ అంతా సరిగా చదును చేయకపోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనీసం పక్కకు తప్పుకోవడానికి వీల్లేకుండా పోయింది. గోతులు తీసి సరిగా పోర్చుకుండా తమ ఇష్టానుసారంగా వదిలేసి పోవడంపై బిఎస్ఎన్ఎల్ వారిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత కాంట్రాక్టర్లు వెంటనే స్పందించి ఆ ఘాట్రోడ్లో మార్జిన్ల వెంబడి ఉన్న మట్టి, రాళ్ల కుప్పలను సక్రమంగా చదును చేయాలని కోరుతున్నారు. అధికారులు జోక్యం చేసుకొని రోడ్డును వెడల్పు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు మార్జిన్ చదును చేయకుండా వదిలేసిన కాంట్రాక్టర్


మున్సిపల్ కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న సిపిఎం నాయకులు

కుళాయి కనెక్షన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని లంకోజనపల్లి రోడ్డులోని నాయీ బ్రాహ్మణ బజారులో ఇంటింటికీ ఎన్ఎఫ్‌పి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు నగర పంచాయతీ కమీషనర్‌కు గురువారం అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రేకులు ఇంటికి రూ.500, భవనాలకు రూ.6,500 డిపాజిట్లు కట్టుకున్న వారి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. నీళ్ళు సరఫరా చేసే బాధ్యత ఎన్‌ఎపి వారిదని, రిపేర్లు మాత్రమే నగర పంచాయితీదని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు, ఎల్‌పి రోడ్డు శాఖ కార్యదర్శి కెవి పిచ్చయ్య, నాగేశ్వరరావు, అనిల్‌కుమార్, కళ్యాణ్, సుబ్బారావు పాల్గొన్నారు.


ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓ డి.ఈశ్వరమ్మకు గురువారం వినతి పత్రం అందజేశారు. వివిధ రకాల సర్వేలు నిర్వహించడంతో పాటు సచివాలయాల పనులు వల్ల మరింత పని భారం పెరిగిందని పేర్కొన్నారు. దీంతో మానసికంగా, శరీరకంగా అలసిపోవడంతో పాటు ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. సచివాలయం పనులు మినహాయించాలని కోరారు. ఇప్పటికే ఇంటి పన్నులు వసూలు చేపడుతున్నామని, సర్వేలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, పిచ్చయ్య బాబు, వడ్డే బ్రహ్మనాయుడు, గుర్రం భాస్కర్, షేక్ ఖాసింవలి, సుఖంధర్, ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.


కాంట్రాక్టు ఉద్యోగులతో డిఇ నారాయణస్వామి

వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-దర్శి

కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఉద్యోగుల సంఘం నాయకులు కోటంశెట్టి హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు కోరారు. స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇ నారాయణస్వామిరెడ్డిని కలిసి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ వేతన బకాయిలను కాంట్రాక్ట్ ద్వారా ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాటన్‌శెట్టి హనుమంతరావు, నెఐటీయూసీ కార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ యూనియన్ నాయకులు ఎ బాలచెన్నయ్య, జి బ్రహ్మయ్య, జై నారాయణ, బి విజయ్, అబ్రహం, జై లోకయ్య, ఎం శ్రీనివాసులు, ఎస్‌కె మీరావలి, బి రమాదేవి, ఎ నాగలక్ష్మి, బి లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి


రైతులతో మాట్లాడుతున్న ఎఒ బి సంపత్ కుమార్

ప్రజాశక్తి-సిఎస్.పురం

ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పెట్టుబడి తగ్గించుకొని మంచి ఆదాయంతో పాటు ఆరోగ్యాని పొందవచ్చని వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ తెలిపారు. చింతపూడి రైతు సేవా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం పథకంలో భాగంగా ఖరీఫ్ 2025 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ శాఖ, వెలుగు అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి డివిజన్ మాస్టర్ ట్రైనర్ డి విజయరాణి మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో చింతపూడి, పెదరాజుపాలెం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం, వెలుగు సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

తాళ్ళూరు : మండలంలోని తాళ్ళూరులో వ్యవసాయ శాఖ అధికారి బి ప్రసాదరావు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. నువ్వుల్లో దిగుబడిని పెంచాలని, మేలైన సాగు పద్ధతులతో మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఆరుతడి పంటగా వేసవిలో వేసినప్పుడు చీడపీడల బెడద తక్కువగా ఉండి విత్తన నాణ్యత పెరుగుతుందని అన్నారు. విత్తిన నెల రోజులకు కలుపు తీసి బాస్వరం ఎరువును సింగ్ సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వాడినప్పుడు కాల్షియం లభించి దిగుబడి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో విఎఎ వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తాళ్లూరు ఎఒ బి ప్రసాదరావు


తిరుణాల ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిఎస్పి లక్ష్మీనారాయణ

తిరుణాళ్ల ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని వెలుగొండ శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 21, 22, 23తేదీల్లో వరుసగా గరుడ, గజ, రథోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. తిరుణాల (గజోత్సవం) నాడు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ నేపథ్యంలో వెలుగొండ క్షేత్రాన్ని దర్శి డిఎస్‌పి బి లక్ష్మీనారాయణ గురువారం సందర్శించారు. ప్రభలు ఏర్పాటు చేసే స్థలాలు, ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ ఏర్పాట్లను పరిశీలించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా సూచనలు చేశారు. తిరుణాల సందర్భంగా ట్రాఫిక్ విషయంలో పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. శ్రీకృష్ణ యాదవ అన్నదాన సత్రం సందర్శించి ఆ సత్ర కమిటీ అధ్యక్షులు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పిన్నిక హరికుమార్‌ను డీఎస్పీ కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. ఆయన వెంట పొదిలి సీఐ వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ఎస్ఐ రాజ్‌కుమార్ ఉన్నారు.

నేడు తిరునాళ్ల

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి తిరణాల శుక్రవారం జరగనున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు మాదాసు నారాయణ, సంగు కొండలు తెలిపారు. అలంకరణ, పూజా కార్యక్రమం, ప్రసాదం నైవేద్యం ఉన్నట్లు తెలిపారు. రాత్రికి భజనలు, కోలాటాలు రెండు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం, జనసేన, వైసిపి ప్రభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు పాల్గొనట్లు తెలిపారు.

అగ్నిప్రమాద బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని ఓబుళాపురం గ్రామంలో గత ఆదివారం వేకువ జామున అగ్నిప్రమాదానికి గురై దుగ్గిపోగు రాములమ్మకు చెందిన పూరి గుడిసె కాలిపోయింది. ఈ సంఘటనలో గుడిసెతో పాటు ఇంటి సామగ్రి, తన కుమార్తె వివాహం కోసం దాచుకున్న నగదు అగ్నికి ఆహుతైంది. విషయం తెలుసుకున్న వైసిపి యువ నాయకుడు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ ఛైర్మెన్ బొర్రా కృష్ణారెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ శీలం పొట్రెడ్డి, ఎంపీటీసీ దేవదాస్, వార్డు మెంబర్ భూమిరెడ్డి పాల్గొన్నారు.


సహాయం చేస్తున్న వేమిరెడ్డి రామచంద్రరెడ్డి

ప్రజాశక్తి
శుక్రవారం 21 మార్చి 2025

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం


సిసింద్రీ (ఫైల్)

ప్రజాశక్తి-సింగరాయకొండ

స్నేహితులతో వచ్చి బుధవారం సరదాగా సముద్రంలో దిగిన యువకుడు గల్లంతుకాగా గురువారం శవమై బయటకు వచ్చాడు. టంగుటూరు మండలం ఎం.నిడమనూరుకు చెందిన చాట్రగడ్డ సిసింద్రీ(29) తన తమ్ముడు చాట్రగడ్డ హరీష్, స్నేహితుడు, టంగుటూరు మండలం ఎం నిడమనూరు గ్రామానికి చెందిన అందేటి దినేష్‌తో కలిసి బుధవారం శింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరానికి స్నేహితులతో వచ్చి సముద్రంలోకి దిగాడు. ఈ సమయంలో చాట్రగడ్డ సిసింద్రీ ఒక్కసారిగా అలల తాకిడికి గల్లంతయ్యాడు. బుధవారం రాత్రి కావడంతో వెతికినా ఫలితం లేకపోయింది దీంతో గురువారం ఉదయం నుంచి పాకల సముద్రతీరం వద్ద సిసింద్రీ కుటుంబ సభ్యులు తన బంధువులతో కలిసి వెతికారు. అయినా ఫలితం దక్కకపోవడంతో పోలీసులు డ్రోన్ కెమెరా ద్వారా సముద్రం వద్ద వెతుకులాట మొదలుపెట్టారు. డ్రోన్ కెమెరా, పోలీసులతో పాటు మెరైన్ పోలీసులు కూడా వెతికారు. టంగుటూరు మండలం తేటుపురం సముద్రం వద్ద మృతదేహం ఉందని మత్స్యకారులు చెప్పడంతో పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించి మృతుడు టంగుటూరు మండలానికి చెందిన చాట్రగడ్డ సిసింద్రీగా గుర్తించారు. మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ బి మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సిసింద్రీ, హరీష్ ఇద్దరూ సొంత అన్నదమ్ములు. వీరిద్దరితో పాటు వీరి స్నేహితుడు దినేష్ కూడా హైదరాబాదులో బేల్దారు పని చేస్తూ గత వారం రోజుల క్రితం ఇంటికి వచ్చారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో బెంగళూరుకు వెళ్లి బేల్దారు పని చేసుకుని జీవనం సాగిద్దామని అనుకున్న సమయంలో సరదాగా పాకల సముద్ర తీరానికి వచ్చి మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

ప్రజాశక్తి-పొన్నలూరు

చేపల వేటకని చెరువులోకి ప్రమాదవశాత్తూ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చెన్నిపాడు గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన నూకతోటి చిరంజీవి(18) బుధవారం గ్రామానికి సమీపంలోని పాలేరు వాగులోకి చేపలు పట్టుకోవడానికి వెళ్లాడు. చేపలు పడుతూ ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందినట్లు మృతుడి అన్న నూకతోటి అంకమ్మరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిరంజీవి పుట్టుకతో మూగ, చెవుడు ఉన్నాయన్నారు. అతను తన తల్లితో పాటు చిన్న చిన్న కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని భోగనంపాడులో పేకాట ఆడుతున్న ఎనిమిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.9,430 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అనుక్ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

వయోజన విద్యను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి పర్చూరు

చదువురాని వయోజనులు నవ భారత సాక్షరత కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వయోజన విద్యా శాఖ పర్యవేక్షకులు కొనిదెల మనోరంజన్ తెలిపారు. గురువారం వెలుగు సమావేశం హాలులో వాలంటరీ టీచర్లకు పరీక్షల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కె. రామకృష్ణ, సిసిలు, యానిమేటర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

చెరువులో జారిపడి అన్నదమ్ములు మృతి

తూర్పు హరిజనవాడలో విషాదం


అభిషేక్ (ఫైల్)


డేవిడ్‌పాల్(ఫైల్)

ప్రజాశక్తి-కురిచేడు

ప్రమాదవశాత్తూ చెరువులో పడి ఇద్దరు అన్నదమ్ములు మృతిచెందిన ఘటన గురువా రం చోటుచేసుకుంది. కురిచేడు, తూర్పు హ రిజనవాడకు చెందిన బత్తుల నరసింహా రావు, కల్పనకు ఇద్దరు మగపిల్లలు. బత్తుల అభిషేక్ (10), బత్తుల డేవిడ్‌పాల్ (8). వీరు కురిచేడులోని బాలికోన్నత పాఠశాలలో ఒకరు ఐదో తరగతి, మరొకరు మూడో తర గతి చదువుతున్నారు. వీరిద్దరూ తమ ఇంటి కి సమీపంలో గల చెరువు దగ్గరకు వెళ్లి ఆ దుకునే క్రమంలో బత్తుల అభిషేక్ కాలు జారి చెరువులో పడ్డాడు. అన్నను కాపాడేందుకు తమ్ముడు చెరువులో దిగగా.. కూరుకు పోయి ఇద్దరూ చెరువులో మునిగి పోయారు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న కొంతమంది విద్యార్థులు ఇళ్లకు వచ్చి చెప్పగా వెంటనే స్థానికులు కొంతమంది చెరువు వద్దకు వెళ్లారు. అప్పటికే అన్నదమ్ములు మృతి చెందారు. ఈ విషాద ఘటనతో తూర్పు హరిజనవాడలో విషాదఛాయలు అలుము కున్నాయి. ఇద్దరు పిల్లలూ మృతిచెందడంతో తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరితరమూ కావడం లేదు.

సోలార్ ప్లేట్లు, మోటార్ల దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-శింగరాయకొండ

సోలార్ ప్లేట్లు, నీటి మోటార్లను దొంగతనం చేస్తున్న ముఠాను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచినట్లు శింగరాయకొండ సిఐ సిహెచ్ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. గురువారం శింగరాయకొండ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. టంగుటూరు మండలం మల్లవరపాడు గ్రామానికి చెందిన గౌతుకట్ల అశోక్, పొన్నూరి రాంబాబు, టంగుటూరు మండలం మల్లవరప్పాడు గ్రామానికి చెందిన పాటిబండ్ల శ్రీకాంత్లు ముగ్గురూ కలిసి రైతులు పొలాల్లో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్లేట్లు, వాటితో పాటు నీటి మోటార్లను దొంగతనం చేసి అమ్ముకొని వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తుంటారు. శింగరాయకొండ సర్కిల్ పరిధిలో, టంగుటూరు మండలంలో, అదేవిధంగా సంతనూతలపాడు మండలంలోని పలుచోట్ల జరిగిన చోరీలపై కేసులు నమోదయ్యాయి. రైతులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో టంగుటూరు మండలంలోని కందులూరు నుంచి ఎర్రజర్ల వెళ్లే రోడ్డులోని పొలాల్లో 20 సోలార్ ప్లేట్లను తీసుకొని ఆటోలో అమ్ముకునేందుకు టంగుటూరు గౌడ కాంప్లెక్స్ వద్దకు వచ్చి తిరుగుతున్న సమయంలో అనుమానం వచ్చి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వీటితోపాటు సంతనూతలపాడు మండలంలోని మైనంపాడు వెళ్లే రోడ్డులో కూడా పొలాల్లో 15 సోలార్ ప్లేట్లను దొంగలించినట్లు విచారంలో బయటకు రావడంతో వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు పోలీసులు తెలిపారు. సోలార్ ప్లేట్లు అమ్ముకున్న రూ.35 వేల నగదుతో నీళ్ల ఇంజను ఒకటి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.


వివరాలు చెబుతున్న సిఐ హజరత్తయ్య

ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయాలి

ప్రజాశక్తి-యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి తహశీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్వోల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె.రవి కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలోని ఓటరు కార్డుకు ఆధార్ నెంబరు లింక్ చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్‌లను విచారణ చేసి రిపోర్టులను తహసీల్దారు కార్యాలయంలో సమర్పించాలని బీఎల్వోలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విష్ణు ప్రసాద్, సాంబశివరావు, భాస్కరరావు, సీనియర్ అసిస్టెంట్, వీఆర్వో రవి, శేషుబాబు, బీఎల్వోలు పాల్గొన్నారు.


వేమూరు: వేమూరు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం నియోజకవర్గం స్థాయి బూత్ లెవెల్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి 89-వేమూరు అసెంబ్లీ నియోజకవర్గం, మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పాల్గొని బూత్ లెవెల్ అధికారుల బాధ్యతలు గురించి వివరించారు. అలాగే విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండరాదన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వేమూరు, చుండూరు తహశీల్దార్లు సుశీల, నాగరాజారావు, ఆర్.ఐ శ్రీనివాసరావు, అమృతలూరు డిప్యూటీ తహశీల్దార్ మరియు నియోజకవర్గం లోని బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పురుగు మందుల వినియోగంలో జాగ్రత్తలు అవసరం

ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి

ప్రజాశక్తి-ఇంకొల్లు

పురుగు మందుల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి అన్నారు. నాబార్డ్ మరియు బాపట్ల చర్ఫ్ సంస్థ, ఇంకొల్లు ఎఫ్.పి.ఓ సెంటర్, పర్చూరు ఉద్యానవన శాఖ, ఇంకొల్లు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు బాపట్ల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ రైతులు పురుగు మందులు వినియోగించేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. క్రిమిసంహారక మందులు, తెగుళ్ళ మందులు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ పొందిన, అధీకృత డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన మందు డబ్బాపై బ్యాచ్ నెంబరు ఎక్స్‌పైరీ తేదీ చూసుకోవాలన్నారు. రక్షక కిట్లను రైతులకు ఉచితంగా అందించారు. కీటక విభాగంకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రత్నకుమారి మాట్లాడుతూ సిఫార్సు చేసిన మోతాదు మీదకే నీళ్లలో కలుపుకొని వంటిపై, ముఖంపై పడకుండా మొక్కలపై సమపాళ్లలో పడేటట్లు పిచికారీ చేయాలని తెలిపారు. కీటక విభాగపు డీన్ కోటేశ్వరరావు మాట్లాడుతూ తేనెటీగలు రైతు మిత్రులని తేనెటీగలకు హాని కలిగించే మందులు కానీ పనులు కానీ రైతులు చేయొద్దన్నారు. ప్రకృతిలో తేనెటీగల పాత్ర కూడా చాలా ముఖ్యమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎఫ్‌పిఒ.ఎండి ముప్పరాజు శ్రీనివాసరావు, చర్ఫ్ సంస్థ ప్రతినిధులు దివ్యశ్రీ, శివకుమార్ మరియు ఇంకొల్లు మండలంలోని కొనికి, సూదివారిపాలెం హనుమోజిపాలెం, పూసపాడు, ఇంకొల్లు తదితర గ్రామా లకు చెందిన రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి

జాబ్‌మేళాలో 21 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-అద్దంకి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అద్దంకిలో జాబ్ మేళా నిర్వహించారు.ప్రముఖ కంపెనీలైన అమరరాజా, హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్, ఐఆర్ఎస్‌టి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్‌మేళాకు 39 మంది హాజరుకాగా 21 మంది ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.ప్రణయ్, కళాశాల ప్రిన్సిపాల్ లాజరెస్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపినాథ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న మీటర్ రీడర్లకు ఉద్యగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ విద్యుత్ మీటర్ రీడర్ల యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మీటర్ రీడర్లు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఒంగోలు ఎస్ఈ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు, శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడారు. ధర్నా అనంతరం మీటర్ రీడర్లు ఎస్ఈకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రత్నరాజు, కార్యదర్శి కుంచాల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

'విద్యుత్ స్మార్ట్ మీటర్లు-సర్దుబాట్లు'పై 23న సదస్సు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విద్యుత్ స్మార్ట్ మీటర్లు-సర్దుబాట్లు అనే అంశంపై ఈ నెల 23న సదస్సు నిర్వహించనున్నట్లు ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మారెళ్ల సుబ్బారావు, టి.భక్త సింగ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో టిడిపి కూటమి కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమని నమ్మబలికి అధికారం చేపట్టిన తరువాత రూ.15,484 కోట్లు సర్దుబాటు పేరుతో భారాలు మోపిందని ఆరోపించారు. ఈ అంశంపై నగర ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఎల్బీజీ భవన్‌లో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు నగర ప్రజలు, పుర ప్రముఖులు, అభ్యుదయవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

2024-25 సంవత్సరానికి సంబంధించి బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలకు ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్.నాగలక్ష్మి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను 21 నుంచి 60 సంవత్సరాల లోపు అర్హులైన వారు తమ కుల ధ్రువీకరణపత్రం, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డులతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నేడు అన్నదానం

ప్రజాశక్తి-సంతమాగులూరు

నేడు శుక్రవారం సంతమాగులూరులోని శ్రీ ఆవుల మంద గురు చెన్నా దాసు 134వ ఆరాధన మహోత్సవం జరుగుతుందని చెన్నా దాసు గ్రామ కమిటీ నాయకులు ఆవుల మంద ఓంకార్, చెన్నాదాస్ తెలిపారు. ఈ ఆరాధన సందర్భంగా గ్రామంలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే సాయంత్రం 6 నుంచి గ్రామంలో గంధం ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాత్రి 9 గంటలకు కళాకారులతో నీలంపాటి అమ్మవారి పూర్తి నాటకం ప్రదర్శింపబడుతుందన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

పీడీని కలిసిన శివకుమార్

ప్రజాశక్తి-భట్టిప్రోలు : బాపట్ల జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి (పీడీ) రాధా మాధవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి పులిమి డోల శివకుమార్, తెలుగుదేశం పార్టీ నాయ కులు తిరువీధుల కాళిదాసు (సిద్ధాంతి) బాపట్ల పిడి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన శివకుమార్ టిడిపి బీసీ సెల్ కార్యదర్శిగా బీసీ సామాజిక వర్గానికి అనేక విధాలా తోడ్పాటు అందిస్తూ ఉంటాడు. కాగా ఈ మేరకు పిడిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు శివకుమార్ తెలిపారు.

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం రాత్రి ఇస్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముస్లింలకు అండగా ఉంటానని, ఒంగోలు నియోజకవర్గంలో ముస్లింలకు సమస్యలు వచ్చినా తాను పరిష్కరిస్తానన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, టివి. శ్రీరామూర్తి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యక్కల తులసీరావు, మేడికొండ మోహనరావు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షేక్ కఫిల్ బాషా, పఠాన్ హనీఫ్ ఖాన్, మౌలానా ఆబీద్, షేక్ భక్షి, మహమ్మద్ ఖాన్, అమరుల్లా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

బాపట్ల జిల్లా అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ప్రగతి నివేదికల తయారీపై అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అనుబంధ మరియు పారిశ్రామిక రంగంలో అభివద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూలమైన వాతావరణం ఉందన్నారు. 103 కిలోమీటర్ల సముద్ర తీరం ఉందని, దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో మత్స్య, ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. జిల్లాలోని కష్ణానది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్లల అభివద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కష్ణ పశ్చిమ డెల్టా కాలుల మరమ్మతులకు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఇ అనంతరాజు, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు

కులవృత్తిదారులు ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో బీసీ కుల వత్తుదారులతో గురువారం ఆధరణ పథకం ఫేస్ -3 రాయితీ రుణాల మంజూరు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం కోసం రూ. లక్ష వరకూ రాయితీపై రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రుణాలకు అర్హులైన వారు రుణం మొత్తంలో 10 శాతం ముందుగా డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10 శాతం డిడి పోనూ మిగిలిన 90 శాతం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని జత చేసి ఆయా కుల వృత్తిదారులకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. బీసీ కులాల నాయకులు తెలిపిన అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, బీసీ కులాల నాయకులు వెంకటేశ్వర్ల, చేజర్ల సతీష్, శ్రీనివాసరాజు, మారం రవికుమార్, జొన్నాదుల వెంకటేశ్వర్లు ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, అగ్నికుల క్షత్రీయుల కార్పొరేషన్ డైరెక్టర్లు ముమ్మిడి రామకష్ణ, వి. వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమం సంఘం జిల్లా ఇన్‌ఛార్జి అధ్యక్షుడు బాపట్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేసవికాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్



వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న డిఎం,హెచ్ఒ డాక్టర్ వెంకటేశ్వర్లు

వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కార్యక్రమాన్ని 100 శాతం అమలు చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ వైద్యాధి కారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, ప్రోగ్రాం అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ పాఠశాల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వేసవి కాలంలో వచ్చే వ్యాధుల నుంచి కాపాడాలన్నారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త గర్భిణులను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి రిజిస్టర్ చేసిన వారికి సకాలంలో సేవలందించాలన్నారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి సరైన చికిత్సను అందిస్తే మాత మరణాలను నివారించవచ్చన్నారు. ఐదేళ్ల లోపు బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి న్యూట్రిషన్ రీహాబిటేషన్ సెంటర్‌కు సిఫారసు చేస్తే శిశు మరణాలను నివారించ వచ్చన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు నిర్దేశించిన అన్ని టీకాలను సకాలంలో వేసి వారి వివరాలను యువిఇన్ యాప్, ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయా లని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివే పిల్లలకు రాష్ట్ర బాల సురక్ష కార్యక్రమం ద్వారా పరీక్షలు నిర్వహించాలన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి ముఖ ఛాయా చిత్రం ద్వారా హాజరును అమలు చేస్తామని తెలిపారు. వేసవికాలంలో వడదెబ్బ నివారణకు ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారు. ఒఆర్ఎస్ తయారీపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఒఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అభ ఐడి 100 శాతం అమలు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాలలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుచున్న వారికి సకాలంలో చికిత్సన అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి. పద్మజ, డిపిఎంఒ డాక్టర్ సౌజన్య, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రీవాణి. డాక్టర్ శ్రవణ్, డాక్టర్ హేమంత్, డేటా మేనేజర్ చల్లా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి

సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన బాటప్ల, చీరాల ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, మద్దులూరి మాలకొండయ్య తమ నియోజక వర్గాల్లోని సమస్యలపై అసెంబ్లీ గురువారం గళం విప్పారు. సమస్యల ప్రస్తావనతో పాటు అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యల గురించి మంత్రుల దృష్టికి తెచ్చారు.

కాలువలకు మరమ్మతులు చేయాలి

చీరాల ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, బాపట్ల ప్రాంతాల్లోని బకింగ్ హామ్ కాలువ ,కొమ్మ మూరు కాలువలను అభివృద్ధి చేయాలని చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొడయ్య కోరారు. అసెంబ్లీలో పలు అంశాలపై అస్లెంబ్లీ ఎమ్మెల్యే గురువారం మాట్లాడారు. పంట కాలువలు, మురుగు కాలువల మరమ్మతుల గురించి, ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ గురించి మాట్లా డారు. రామాపురం బీచ్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రుల దృష్టికి తీసుకెళ్ళారు. తీరంలో పోలీస్‌స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్నారు. చీరాల వాడరేవులో ఫిషింగ్ హార్బర్‌ను తర్వగా నిర్మించాలని కోరారు. రామాపురం బీచ్‌ను బ్లూఫ్లాగ్ బీచ్‌గా తీర్చిదిద్దేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. బాపట్ల-చీరాల పట్టణాలను జంట నగరాలుగా అభివృద్ధి చేయడం ద్వారా జిల్లా అభివృద్ధి అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఎమ్మెల్యేలు పలు సమస్యలను ప్రస్తావించడంతో, నిధులు కోరారు. అయితే ఎలాంటి హామీలు లభించిన పరిస్థితి లేదు.కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కోసం నిధుల మంజూరు లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు చీరాలలో చేనేతపార్కు ఏర్పాటుకు ఎలాంటి చర్యలు లేవు. చీరాల, బాపట్ల ఏరియా వైద్యశాలల అభివృద్ధి, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ఊసు లేదు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి గురించి చర్చ జరిగింది. అయినప్పటికీ నిధులు మంజూరు ఊసే లేదు.

టూరిజాన్ని అభివృద్ధి చేయాలి

బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లాలో బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధి గురించి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు అసెంబ్లీలో మాట్లా డారు. బాపట్ల సూర్యలంక బీచ్ ఆంధ్రరాష్ట రాజధాని విజయవాడకు 80 కిలోమీటర్లలో ఉందని తెలిపారు. తెలంగాణా రాజధాని హైదరాబాద్‌కు కూడా దగ్గర ఉన్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల నుంచి పర్యాటకులు ఇక్కడకు వస్తున్నట్లు తెలిపారు. సూర్యలంక క్లీన్ అండ్ శాండీ బీచ్ అని తెలిపారు. అక్కడ రివర్ టూరిజాన్ని అభివృద్ధి చేయవచ్చునని తెలిపారు. బాపట్ల నుంచి నిజాంపట్నం వరకూ 18 కిలోమీటర్ల మేర పెద్ద కాలువలు ఉన్నట్లు తెలిపారు.అక్కడ 8 నుంచి 10 మీటర్ల లోతున కాలువలు ఉన్నట్లు తెలిపారు. ఆ కాలువలు సుమారుగా 100 మీటర్ల వెడల్పుతో సముద్రముఖ ద్వారం వద్ద 200 మీటర్లు వెడల్పుతో ఉన్నట్లు తెలిపారు. సిప్లెయిన్ కూడా అక్కడ దించేందుకు అనుకూలమైన ప్రదేశంగా ఉందన్నారు. ఈ ప్రాంతాన్ని తదనుగుణంగా అభివృద్ధి చేయాలని కోరారు. చీరాల- బాపట్ల మధ్య రాజదండు రోడ్డు బ్రిటిష్ కాలం నుంచి 80 అడుగుల వెడల్పున ఉన్నట్లు తెలిపారు. బాపట్ల సూర్యలంక ఎయిర్ ఫోర్స్ రోడ్డు నుంచి చీరాల వాడరేవు వరకూ ఈ రోడ్డును అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు.